## కొడంగల్‌లో ఖాళీ అవుతున్న కాంగ్రెస్

కొడంగల్, అక్టోబర్ 31 : మంగళవారం మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సమక్షంలో మండలంలోని చిట్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు నర్సింహులుగౌడ్, మంగలి నవీన్‌కుమార్, వాజీద్, బుర్ర అంజి, కృష్ణయ్య, కుమారి వెంకట్, రాములు, అబ్దుల్ రహీం, శ్రీశైలం, శీను, గిరిని శ్రీశైలం, వడ్ల రాములు, ఫకీరప్ప, శేఖర్, సాయప్ప, మౌలానా, ఇంతియాజ్, సలీం, తలారి ఫకీరప్ప, వెంకటప్ప, సాయప్ప, బిచ్చప్ప, రామప్ప, నాగేశ్, ప్రకాశ్, భీములు, జగ్గప్ప, పవన్ తదితరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొడంగల్‌లో రోజురోజుకూ కాంగ్రెస్ ఖాళీ అవుతున్నదన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే చేపట్టిన అభివృద్ధికి ఆకర్షితులై ప్రతిపక్షాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని మంత్రి పేర్కొన్నారు.

### ఎంపీపై దాడిని ఖండించిన మంత్రి

మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై నిన్న జరిగిన దాడిని మంత్రి తీవ్రంగా ఖండించారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడి చేయడం ప్రజాస్వామ్యానికి మచ్చగా మారిందన్నారు. ఓటమి భయంతోనే ప్రతిపక్షాలు రెచ్చగొట్టడం, దాడులు చేయడానికి ప్రోత్సహించడం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రతిపక్షాలు సహకరించాలని మంత్రి మహేందర్‌రెడ్డి కోరారు.



ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు

## కనుమరుగవుతున్న కాంగ్రెస్

కోస్గి : కొడంగల్ నియోజకవర్గంలో రోజురోజుకు కాంగ్రెస్ పార్టీ కనుమరుగుతున్నది. మంగళవారం కోస్గి మున్సిపల్‌లో కోనేర్ సాయప్ప, వెంకట్‌నర్సింహులు ఆధ్వర్యంలో 250 మంది ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. కోనేర్ కిష్టప్ప, కోనేర్ రఘు, కోనేర్ వెంకటయ్య, రాములు, కోనేర్ పెద్ద రఘు, గండీటి యాదయ్య, బెజ్జు రాములు, టి. రాఘవేందర్, బాసీద్, మౌలానా, ప్రకాశ్, ధనపురం నర్సింహులు, మడుగు అంజిలయ్య, కాలమ్మగుడి ఖాజా, శేఖర్, భాస్కర్, నర్సింహులు, ఆనంద్, డ్రైవర్ రమేశ్, శాసం కేశవులు, కొత్త రాజప్ప, గంగాపురం వెంకట్రాములు, మడుగు శ్రీనివాస్, దేశ్‌పాండే దేవమ్మ, బండమీదిపల్లి లక్ష్మి, గండీటి యాదయ్యతోపాటు 200 మంది కార్యకర్తలు పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఏన్‌ఆర్‌ఈజీఎస్ స్టేట్ డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి, కౌన్సిలర్లు మాస్టర్ శ్రీను, బాలేశ్, మున్సిపల్ అధ్యక్షుడు రాజేశ్, నాయకులు ఓంప్రకాశ్, కిష్టప్ప, విజయ్, శ్రీను, వెంకట్రాములు, వెంకటేశ్, నరేశ్ పాల్గొన్నారు.

# అందరి చూపు.. బీఆర్‌ఎస్ వైపే..

- అభివృద్ధి, సంక్షేమ పథకాలు నచ్చి బీఆర్‌ఎస్‌లోకి..
- పార్టీ బలోపేతానికి కృషిచేయాలి
- మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ఆనంద్, నరేందర్‌రెడ్డి, యాదయ్య, అంజయ్యయాదవ్
- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా భారీ చేరికలు

## పార్టీ బలోపేతానికి కృషి

చేవెళ్ల రూరల్ : చేవెళ్ల మండలంలోని తంగడపల్లి గ్రామం నుంచి 100 మంది కార్యకర్తలు, న్యాలట గ్రామం నుంచి 70 మందికి పైగా కార్యకర్తలు ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్న బీఆర్‌ఎస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా ఉండడమే కాకుండా వారిని కాపాడుకుంటుందన్నారు. అందరం కలిసికట్టుగా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో ఎంపీపీ విజయలక్ష్మి, జడ్పీటీసీ మాలతి, వైస్ ఎంపీపీ శివప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట రంగారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింహులు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్, మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాణిక్యారెడ్డి, బీఆర్‌ఎస్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు రాములు, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు శివారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శివనీల చింటు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు రవికాంత్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు రామాగౌడ్, రైతు బంధు సమితి కౌకుంట్ల అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శులు, సర్పంచ్‌లు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ యాదగిరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫయాజ్, బీఆర్‌ఎస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఘనీ, బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు శేఖర్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులతో ఎమ్మెల్యే యాదయ్య

## కంటికి రెప్పలా..



కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ, పీఏసీఎస్ మాజీ చైర్మన్ మల్లారెడ్డి గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే ఆనంద్

మోమిన్‌పేట : తెలంగాణలో బీఆర్‌ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి అందరి చూపు బీఆర్‌ఎస్ వైపే మళ్లిందని బీఆర్‌ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ, పీఏసీఎస్ మాజీ చైర్మన్ మల్లారెడ్డి, ఇజ్రాచిట్టెంపల్లి కాంగ్రెస్ మాజీ ఎంపీటీసీ పాండునాయక్, పీఏసీఎస్ డైరెక్టర్, బీజేపీ నాయకులు, ఎన్కతల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు 60 మంది మంగళవారం మోమిన్‌పేటలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ.. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు నచ్చి ఇతర పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు బీఆర్‌ఎస్‌లోకి వలస బాట పడుతున్నారన్నారు. పార్టీ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని పేర్కొన్నారు. ప్రతీ కార్యకర్త బీఆర్‌ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ సంక్షేమ పథకాలను, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి బీఆర్‌ఎస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులున్నారు.

## సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష

షాద్‌నగర్‌రూరల్ : రాష్టంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు పార్టీకి శ్రీరామరక్షగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని కంసాన్‌పల్లి, భీమారం, పలు గ్రామాల్లోని కాంగ్రెస్, బీజేపీ నాయకులు మంగళవారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వివిధ గ్రామాల్లోని కాంగ్రెస్, బీజేపీ నాయకులు స్వచ్ఛందంగా బీఆర్‌ఎస్‌లోకి వలసలు వస్తుడటంతో షాద్‌నగర్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ మరింత బలోపేతం అయిందని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ ఫథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. రాష్ట్రంలో సంక్షేమ ఫథకాలు అందని గడప లేదన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను గడపగడపకు వివరించాలన్నారు. గ్రామాలు, తండాలు మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని కంసాన్‌పల్లి గ్రామంలోని కాంగ్రెస్ నాయకులందరూ బీఆర్‌ఎస్ పార్టీలోకి చేరడంతో దాదాపు కాంగ్రెస్ క్లీన్ స్వీప్‌గా మారిందని రాజకీయ విశ్లేషకులు తెలుపుతున్నారు. దీంతో బీఆర్‌ఎస్ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



కొత్తూరు మున్సిపాలిటీలో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న యువత

### కేసీఆర్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

కొత్తూరు : బీఆర్‌ఎస్ పార్టీ గెలిచి కేసీఆర్ తిరిగి మఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలోని అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీలో పలువురు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మండల పరిధిలోని ఇన్ముల్‌నర్వలో కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్ ఆధ్వర్యంలో యువత బీఆర్‌ఎస్‌లో చేరారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసేందుకు సిద్ధమవుతున్నట్లు నాయకులు తెలిపారు.

## 'సీ విజిల్' యాప్ ఓటర్లకు బ్రహ్మాస్త్రంలాంటిది

### రంగారెడ్డి కలెక్టర్ భారతి హోలీకేరీ



ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 31 : శాసనసభ ఎన్నికలు పారదర్శకంగా జరుగటానికి ప్రజలు 'సీ విజిల్' యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ భారతి హోలీకేరీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఎవరైనా ఓటర్లను ప్రలోభాలు పెట్టినా.. భయబ్రాంతులకు గురిచేసినా.. బలవంతంగా ప్రభావితం చేసినా.. సీ విజిల్ యాప్ ద్వారా ఎవరైనా వెంటనే తమకు సమాచారం అందించాలని తెలిపారు. ఫిర్యాదు అందిన వంద నిమిషాల్లో సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఎలక్షన్ కమిషన్ ప్రజల చేతిలో సీ విజిల్ అనే బ్రహ్మాస్త్రాన్ని పెట్టిందన్నారు. అండ్రాయిడ్ మొబైల్ ఉన్న ఎవరైనా సీ విజిల్ యాప్‌ను ప్లేస్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. సమస్యను ఎప్పటికప్పుడు కెమెరా ఆన్ చేసుకుని ఫోటో లేదా వీడియో తీసి సంక్షిప్తంగా టైప్ చేసి సీ విజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. సీ విజిల్ యాప్ ద్వారా చేసే ఫిర్యాదు చేసేవారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.

ఎన్నికలు సజావుగా.. పారదర్శకంగా జరగాలంటే ప్రజలు తమ కండ్లముందు కనిపిస్తున్న అన్యాయాన్ని వెంటనే సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. సీ విజిల్ యాప్ సురక్షితమైందని దీనిని ఆపరేటింగ్ చేయడం సైతం చాలా సులువైందన్నారు. ఇంగ్లిష్‌లో, తెలుగులో సమస్యను పంపించవచ్చున్నారు. రంగారెడ్డిజిల్లాలోని ప్రజలు సీ విజిల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఏసీఐ దివ్యాంగుల కోసం 'సాక్ష్యం' అనే యాప్‌ను తయారుచేసిందన్నారు. ఈ యాప్ ద్వారా వివిధ రకాల సేవలను పొందుటకు అవకాశం కల్పించిందని తెలిపారు. దివ్యాంగులకు కొత్త ఓటరు నమోదు, ఓటరు బదిలీ, తప్పుల సవరణ, తీసివేత, ఆధార్‌తో అనుసంధానం, వీల్ చైర్ కోసం అభ్యర్ధన, దివ్యాంగులకు ఓటరు కేంద్రం వరకు చేరవేయడం, తిరిగి పంపుటకు అభ్యర్ధన, సహాయకులకు అభ్యర్ధన, ఎలక్ట్రోల్‌లో పేరును గుర్తుంచుకోవడం, పోలింగ్ కేంద్రం ఎక్కడో తెలుసుకోవడం మొదలైన సేవలు ఈ యాప్ ద్వారా అందుతాయని కలెక్టర్ పేర్కొన్నారు.